పుస్తకాలు, పెన్నుల పంపిణీ



చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఉప్పల్ కార్పొరేటర్ రజితారెడ్డి

మల్లాపూర్: శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ దుర్గామాతకి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్వీ కిట్టు ఆధ్వర్యంలో 200 మంది చిన్నారులకు పుస్తకాలు, పెన్నులను రజితారెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు పంపిణీ చేశారు.

నాగలక్ష్మీనగర్ శివాలయంలో...

మల్లాపూర్ నందీశ్వరాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి దేవాలయంలో సరస్వతి పూజ అనంతరం చిన్నారులకు పుస్తకాలను.పెన్నులు, పలకాలను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరిగౌడ్, పీజీ సుదర్శన్ రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నందీశ్వరాలయంలో చిన్నారులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న నెమలి అనిల్‌కుమార్

బతుకమ్మ సంబరాలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



కృపానంద్ అపార్ట్‌మెంట్స్ వద్ద...



దివ్యాంగుల సమితి ఆధ్వర్యంలో...



మారుతీనగర్ డీఎస్ అపార్ట్‌మెంట్‌లో...



బతుకమ్మతో అల్వాల్ కార్పొరేటర్ శాంతి

ఉప్పల్: ఉప్పల్ మినీశిల్పారామంలో గురువారం బతుకమ్మ సందడి నెలకొంది. ఈ సందర్భంగా జయంతి నారాయణ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించింది. సాత్వి, నైవేద్య తేజస్విని, శ్రీనిధి, నిఖిల, చాందినీలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

మల్కాజిగిరిలో...

మల్కాజిగిరి: మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని పలు కాలనీల్లో, సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద గురువారం సద్దుల బతుకమ్మల సందడి నెలకొంది. మహిళలు సద్దుల బతుకమ్మలను ఒకచోట పెట్టి ఉత్సాహంగా ఆడిపాడారు. సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఏక్ కదమ్ ఫౌండేషన్, దివ్యాంగుల సేవా సమితి సంయుక్తంగా నిర్వహించిన సంబరాల్లో కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

మల్లాపూర్: దసరా పండుగ సందర్భంగా నాచారంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య మహిళా కార్మికులకు గురువారం నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహేష్ యాదవ్,ప్రవీణ్‌చారి, శ్రీమత్‌గౌడ్, మధుగౌడ్, ఎర్రం గణేష్‌రెడ్డి, జాఫర్,షాహిద్,శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



పరమేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్: మల్లాపూర్ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలోని డ్రైనేజీ సమస్యను అతి త్వరలోనే పరిష్కరిస్తామని అన్నపూర్ణ కాలనీవాసులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కాలనీవాసులు పరమేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్, మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

దాండియాలో కార్పొరేటర్ల సందడి



దాండియాలో పాల్గొన్న కార్పొరేటర్లు

రామంతాపూర్: దేవీ నవ రాత్రులు ఉత్సవాల్లో భాగంగా రామంతాపూర్ పూనమ్‌భవన్‌లో గుజరాతీ, మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన గర్బ దాండియా కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్, బీజేపీ సీనియర్ నేతలు సంజయ్ పటేల్, మనీష సుగంధి తదితరులు పాల్గొన్నారు.

చండీయాగం



చండీయాగం నిర్వహిస్తున్న దృశ్యం

రామంతాపూర్: ఇందిరానగర్ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురువారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ మహాచండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోట నరసింహారెడ్డి, ఆలయ ఈవో విజయ భారతితోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మౌలాలి: ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్‌కు అర్హులైన వారు తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని అందుబాటులో ఉంటారని అన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

సభ్యత్వ నమోదును పూర్తి చేస్తాం



సభ్యత్వ నమోదు వివరాలను తెలియజేసిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: బీజేపీ ఆదేశాల మేరకు మల్కాజిగిరి డివిజన్‌లో సభ్యత్వ నమోదును పూర్తి చేస్తామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో సభ్యత్వ నమోదు తీరును తెలియజేశానన్నారు. ప్రజల నుంచి కూడా సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తున్నదన్నారు.

అసత్య ప్రచారం తగదు: డాక్టర్ రాకేష్‌రెడ్డి



రాకేష్‌రెడ్డి

మల్కాజిగిరి: మాజీ మున్సిపల్‌చైర్మన్ సూర్యనారాయణరెడ్డిపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆయన కుమారుడు డాక్టర్ రాకేష్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల్‌నగర్‌లోని తమ భూమికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించారు. ఆరోపణలు చేస్తున్న మాజీద్ షరీఫ్ బంధువు తాజీన్నుసా బేగం వద్ద 1968లో 19 ఎకరాల 20 గుంటల భూమి అగ్రిమెంట్ చేసుకున్నామని, ఆమె చనిపోయిన తర్వాత ఆమె కొడుకులు సుజ్జిత్ అలి, బషారత్ అలి, కూతురు ఫక్రున్నీసా బేగంకు మళ్లీ డబ్బులు చెల్లించి 1974లో అగ్రిమెంట్, 1977లో సేల్‌డీడ్ చేసుకున్నామని చెప్పారు. అప్పటి నుంచి రెవెన్యూ పహానీలో సూర్యనారాయణరెడ్డి పేరు మీదనే భూమి ఉందన్నారు. ఆ భూమి తమ పూర్వీకులదని వారు కోర్టు ద్వారా నిరూపిస్తే దానిని వదులుకోవడానికి సిద్ధంగా వున్నామని పేర్కొన్నారు.

బ్రెయిలీ పుస్తకాల పంపిణీ



బోడుప్పల్: అంధ విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని వాసవీనగర్ కాలనీవాసులు కోరారు. బోడుప్పల్ వాసవినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరిలో ఉన్న తేజ్‌శ్రీ అంధ వికలాంగుల సంస్థలోని విద్యార్థులకు 19 బ్రెయిలీ పుస్తకాలను కాలనీవాసులు పంపిణీ చేశానే. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ రూ.50 వేలు విలువ చేసే పుస్తకాలను పంపిణీ చేశామన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వ్యక్తికి జరిమానా

బోడుప్పల్: బహిరంగ ప్రదేశాలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోడుప్పల్ కమిషనర్ రామలింగం అన్నారు. 15వ డివిజన్ పరిధిలో టెలిఫోన్ కాలనీలో కనకయ్య అనే వ్యక్తి బహిరంగ ప్రదేశంలో చెత్త వేయగా ఇది గమనించిన శానిటరీ అధికారులు అతనికి రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలకు మాత్రమే చెత్తను అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కమలాకర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



ఉప్పల్ జీహెచ్ఎంసి గ్రౌండ్‌లో నిర్వహించే ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరమేశ్వర్ రెడ్డి తదితరులు

ఉప్పల్: ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా నిర్వహించే దసరా ఉత్సవాల కార్యక్రమాలను ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి గురువారం స్థానికులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం కన్నా మిన్నగా ఉత్సవాల ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్లు పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రామ దాహనం, పాలపిట్ట దర్శనం , జమ్మీ పూజలతోపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బజారు జగన్, తెల్కల మోహన్ రెడ్డి, బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య, సల్ల ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా విఠల్‌నాయక్



విఠల్‌నాయక్



నాగిళ్ల బాల్‌రెడ్డి

కుషాయిగూడ: కాప్రా సర్కిల్‌కు చెందిన గుగులోత్ విఠల్‌నాయక్ మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా విఠల్‌నాయక్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నాగిళ్ల

మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్‌కు చెందిన నాగిళ్ల బాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నాగిళ్ల మాట్లాడుతూ తనపై విశ్వాసంతో డైరెక్టర్‌గా అవకాశం కల్పించేందుకు సహకరించిన మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గాదేవిగా పూజలు



ఆదిపరాశక్తి అలంకరణలో...



కట్ట మైసమ్మ ఆలయంలో ..



మహంకాళి ఆలయంలో...



దుర్గాదేవిగా సరస్వతీ అమ్మవారు



దుర్గాదేవిగా అన్నపూర్ణాదేవి



దుర్గాదేవిగా మహంకాళీ అమ్మవారు



ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ అజయ్‌యాదవ్



సంతోష్‌నగర్‌లో అమ్మవారి మండపం వద్ద పూజలు



ఎస్‌వీ నగర్‌లో అమ్మవారికి పూజల్లో పాల్గొన్న ఠాకూర్ బాలాజీసింగ్

మల్కాజిగిరి: దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గాష్టమి పర్వదినం పురస్కరించుకొని ఈస్ట్ ఆనంద్‌బాగ్ సరస్వతీ దేవాలయం, మారుతీనగర్ అన్నపూర్ణాదేవి దేవాలయం, ఓల్డ్ మల్కాజిగిరి ఉజ్జయనీ మహంకాళీ దేవాలయాల్లో భక్తులు దుర్గాదేవిగా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. గురు బాలభక్త బృందం నిర్వాహకుడు శోభన్‌బాబు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు.

ఎస్వీ నగర్‌లో..

కుషాయిగూడ: ఎస్వీ నగర్‌లోని అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఠాకూర్ బాలాజీసింగ్, మామిడి నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండీ హోమం

గౌతంనగర్: ఉత్తమ్‌నగర్‌లోని శ్రీదుర్గా జ్యోతిష్యాలయంలో నిర్వాహకులు మోగు నాగరాజుశర్మ ఆధ్వర్యంలో గురువారం చండీ హోమం నిర్వహించారు. జయగిరి లక్ష్మీనర్సింహస్వామినగర్‌లో అమ్మవారి మండపం వద్ద ఆరాధ్య కలెక్షన్స్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సంతోష్‌నగర్‌లోని అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహించారు.

రామంతాపూర్ పరిధిలో...

రామంతాపూర్: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతాపూర్ పరిధిలోని వివిధ అమ్మవారి దేవాలయాల్లో గురువారం అమ్మవారిని శ్రీ మహాదుర్గ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మేయర్ ప్రత్యేక పూజ

బోడుప్పల్: దేవేందర్‌నగర్ కాలనీలో శ్రీవైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో గురువార మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు దానగల్ల అనిత యాదగిరి, చీరాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



జయగిరి లక్ష్మీనర్సింహస్వామినగర్‌లో అన్నదానం



మైనంపల్లికి ఆహ్వానపత్రిక అందజేసిన శోభన్‌బాబు



సామూహిక కుంకుమార్చనలో మహిళలు



శ్రీదుర్గా జ్యోతిష్యాలయంలో చండీహోమం దృశ్యం

బీహార్ సహయోగ్ దాండియా



దాండియా ఆడుతున్న మహిళలు

గౌతంనగర్: బీహార్ సహయోగ్ సమితి(తెలంగాణ) ఆధ్వర్యంలో గురువారం గౌతంనగర్‌లో దాండియా నృత్య ప్రదర్శన చేశారు. మహిళా సంఘం అధ్యక్షురాలు అనితాభగత్ బృందం నృత్యాన్ని ప్రదర్శించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్ యాదవ్, మనోజ్ యాదవ్, బివేష్ ఝా, దీపక్ యాదవ్, వెంకట్ కిషోర్, మనోజ్ భగత్, సాగర్ భగత్ పాల్గొన్నారు.

దుర్గాష్టమి పూజలు



పూజలు చేస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: దుర్గాష్టమి పురస్కరించుకొని జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారిశుధ్యకార్మికులకు రిక్షాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, ఈఈ శ్రీకాంతి, నారాయణ, ఏఎంహెచ్‌వో రజిని, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు



గౌతంనగర్: దసరా నవరాత్రులను పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ సంజయ్‌నగర్‌లో నివాసముంటున్న ఆకాంక్ష, అక్షయలు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. దేవుళ్ల బొమ్మలు, కొండపల్లి, నక్కపల్లి బొమ్మలతోపాటు దేశవిదేశాల బొమ్మలు సేకరించి కొలువులో ఉంచారు.